"SCABIOL" AN IDEAL REMEDY FOR ALL SKIN DISEASES.

స్కేబియాల్

గీరు, పుచ్చపుగుడ్లు, పొటికలు, మున్నగు సకల చర్మవ్యాధులకు నివారణము అనుమానమేయిన. అంటుకొనును. తయారుచేయువారు:

ది మధుర కాటేజ్ ఇండస్ట్రీస్,
80, బావప్పమొదలి వీధి, మధురై.

Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder ; K. NAGESWARA ROW

VOL 32. THE ANDHRA PATRIKA MADRAS, SUNDAY, 29-4-1945 No, 24

జర్మనీలో రష్యన్ అమెరికన్ సేనల కలయిక



జర్మనీలోని ప్రధాన వైమానిక కేంద్రం టెంపిల్ హోఫ్ రష్యన్ వశమయినట్లు వార్తలు తెలుపుతున్నవి.

త్వరలో బర్లిన్ యుద్ధసమాప్తి

టెంపుల్ హోఫ్ విమానాశ్రయ పతనం

మాస్కో, ఏప్రిల్ 27 : బర్లిన్ యుద్ధాంతం కనుచూపు మేరలోకి వచ్చినట్లేనని రాయిటర్ విలేఖరి వ్రాయుచున్నాడు. అంటర్ డెన్ లిండెన్‌పై రష్యనులు ఇక ఒక్క దూకుదూకినట్లయితే, నగర రక్షణలు పూర్తిగా ధ్వంసమైననే చెప్పవచ్చు.

ఏకాయికన బర్లిన్ నాభిస్థానం పైకి విజృంభించవలసిందని సేనానులు ఉత్తర్వు చేసినందువల్ల రష్యనులు జర్మను ప్రతిఘటన తీవ్రంగా వున్న భాగాలకు పక్కతప్పుకుంటూ ఉత్తర్వులను పాలించారు. ఈ విధంగా వదలివేసిన ప్రాంతాలలో శత్రుసంహారకార్యక్రమం మిత్రసేనలు ఉత్తరోత్తరా ప్రారంభిస్తవి. బర్లిన్ నగర వైమానికస్థావరమైన టెంపుల్ హోఫ్ అనే చోట మాత్రం జర్మనులు ప్రస్తుతం ఒక శ్రేణిగా ఏర్పడి ప్రతిఘటన నాగిస్తున్నారు.

నగరమధ్యభాగంపై పెద్దపెట్టున విజృంభించడానికి జర్మనులు సన్నాహపడుతున్నారు.

బర్లిన్ అరికట్టరక్షణ శ్రేణిలోని రష్యనులను తరిమివేయడమైనదని జర్మన్ హైకమాండ్ ప్రకటిస్తున్నది. ఐతే, రష్యను బలాలు పెద్ద ఎత్తున యుద్ధపిస్తున్నట్లు ఇవే ప్రకటన ఒప్పుకుంటున్నది. హవెల్ హెంజర్‌లో కాల్వను దాటడానికి రష్యనులు యత్నించారు గాని, జర్మనులు తరిమివేశారట.

బర్లిన్ సమీపంలోని టెంపుల్ హోఫ్ విమానాశ్రయం రష్యనుల వశమైంది.

రష్యనుసేన బర్లిన్ నగరం లోని ప్రధాన కార్మిక మండలమైన మొబెయిట్‌లో ప్రవేశించినది. గత 24 గంటలలోనూ టెంపుల్ హోఫ్ విమానాశ్రయంలో ఏ విమానమూ దిగడంగాని, అక్కడినుంచి వెళ్లిపోవడంగాని జరగలేదు.

ప్రధాన పారిశ్రామిక మండలం న్యూకొలిన్ రష్యనుల స్వాధీనమైంది. నిన్న బర్లిన్ కీళ్లలో జరిగిన యుద్ధాలలో 11,500 మంది జర్మన్ ఖైదీలు చిక్కారు.

స్వీనిమండే పట్టణంపై రష్యన్ విమానాలు పెద్దదాడి జరిపినవి. ఓడరేవుదికిపక్కనుంగా బర్లిన్ స్టెట్టిన్ రైలుమార్గంపై వున్న ఆంగర్‌మాంథ్ రష్యనుల చేతిక్కింది. బర్లిన్ వాయవ్య పరిసరాలలోని స్వాండో, పోట్స్‌డామ్, థిఫినోవ్ పట్టణాలు పతనమైనవి.

ఎల్బీనదివైపున్న విటెంబర్గ్ కూడా పడిపోయింది.

రష్యన్ విమానాలు బర్లిన్‌లో మిగిలివున్న జర్మన్ రక్షణలను నుగ్గునుగ్గు చేస్తున్నది.

భూగర్భ మార్గాలలో పోరాడుతున్న రష్యనులు బహుమైలు వురోగమించారు.

నాయకత్రయం ప్రకటన

రెండు ఖండాలుగా విచ్ఛేదం

లండన్, ఏప్రిల్ 27 : అమెరికన్, రష్యన్ సేనలు జర్మనీ నడిగడ్డపై కలుసుకున్నవి. ఈ కలయిక ఫలితంగా జర్మని రెండు ఖండాలుగా విడిపోయింది. బర్లిన్ నగరం ఉత్తరఖండంలో వున్నది. తూర్పు, పశ్చిమ దిశలనుంచి పురోగమిస్తున్న మిత్రబలాలు లీప్జిగ్ నగరానికి 30 మైళ్లు ఈశాన్యంగా వున్న టోర్గా అనే పట్టణానందగ్గర గురువారం మధ్యాహ్నం కలుసుకున్నవి.

చర్చిల్ హర్షం

రష్యన్, అమెరికన్ సేనల సంధింపు వార్తకు హర్షిస్తూ బ్రిటిషు ప్రధాని చర్చిల్ ఈ కింది సందేశాన్ని ప్రకటించాడు: "మిత్రసేనల సంధింపు జరిగింది. కాబట్టి ఇప్పటికీ మిగిలివున్న జర్మన్ మిలిటరీ బలాన్ని నామరూపాలు లేకుండా నాశనంచేయడమే మన కర్తవ్యం. నాజీ ఆధిపత్యాన్ని కుంగదీసేత్తో సహా కుళ్లగించివేయాలి. నాజీ జర్మనీని మనం పాదాక్రాంతం చేసుకోవాలి. ఇందుకు మనకు అసాధారణమైన ఆయుధ సైనికసంపదవున్నది. ఈ సంపదనంతటినీ ప్రయోగించి అచంచల దీక్షాబలంతో మనం మనకర్తవ్యాన్ని నిర్వర్తించి లక్ష్యాన్ని సాధించాలి."

స్టాలిన్ సందేశం

"ఇక మనకర్తవ్యం శత్రువును పూర్తిగా సంహరించి, జేమరతుగా అస్త్రసన్యాసం చేయించడమే మన లక్ష్యం. రష్యనులు ఈ లక్ష్యాన్ని నెరవేర్చి స్వాతంత్ర్యప్రియులైన ప్రజలపై తమకున్న బాధ్యతలను నెరవేరుస్తారు."

రష్యన్, అమెరికన్ సేనల కలయిక విజయ సమాసమైనదే కాబట్టే, మాస్కోలో 324 ఫిరంగులను వరస వరసగా 24 సార్లు పేల్చి విజయకోలాహలం జరుపుతారు.

ట్రూమన్ ప్రకటన

"మిత్రసేనలు కలుసుకున్నవంటే హిట్లర్ ఆఖరు ఆశలుకూడా అడుగంటిన వన్నమాట. మన సేనలు ఇక జర్మనీలో అప్రతిహతంగా విజయయాత్ర చేయబోతున్నవి." అని అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ప్రకటిస్తున్నాడు.

106 రోజుల తర్వాత

వార్సాకు దక్షిణంగా రష్యన్ సేనల విజృంభణ ప్రారంభమైన 106 రోజుల 2 వ పేజీ చూడుడు

ఇటలీలోని నాజీసేనల దుర్గతి

దేశభక్తదళముల తిరుగుబాటు

జర్మనుల సంధి రాయబారములు

రోమ్, ఏప్రిల్ 27 : ఇటలీ జాతీయ విమోచన కమిటీతో ఇటలీలోని జర్మను సైన్యాధిపతులు రాయబారములు జరుపుచున్నారనియు, తమంతట తాము గా జర్మనులు లొంగిపోయేదనుని తెలియజేయుచున్నారనియు ఇటలీలోని మి 2 వ పేజీ చూడుడు

పోలెండు విషయమై త్వరలో స్టాలిన్ ప్రకటన

శాన్‌ఫ్రాన్‌సిస్కో సభ విషయనిర్ణయ సంఘ సభలో లుబ్లిన్‌కమిటీ గురించి చర్చ

లండన్, ఏప్రిల్ 27 : పోలెండ్ విషయమై శాన్‌ఫ్రాన్ సిస్కోలో జరిగే చర్చ లన్నింటినీమించి మార్షల్ స్టాలిన్ ఒక ప్రత్యేక ప్రకటన చేయవచ్చును. సోమవారం సాయంత్రం మార్షల్ స్టాలిన్ సోవియట్ ప్రజలకు తన మేడేసందేశమును ఇవ్వవచ్చును. ఈ మేడే సందేశములో మామూలుగా దేశీయ విదేశీయ విషయముల ప్రస్తావన వుంటుంది.

ప్రస్తుతము సమావేశ మౌతూవున్న సుప్రీమ్‌సోవియట్ సభలోనూ స్టాలిన్ ప్రసంగించవచ్చును. ఈ ప్రసంగంలో పోలెండ్ విషయమై సాకల్యంగా చర్చించవచ్చును.

పోలెండు విషయమై శాన్ ఫ్రాన్ సిస్కోలో తీవ్రాభిప్రాయాలు మాలటోవ్‌కు కొంత ఆశ్చర్యాన్ని కలిగించినవని అందుచేత పరిస్థితులలో కొంతమార్పు రావచ్చుననీ ఇక్కడి విషయజ్ఞులు భావించుచున్నారు. అగ్రరాజ్యత్రయ సంబంధాలకు భంగం యేర్పడుతుందేమో అని రష్యన్‌లకు కొంత అనుమానం ఉంది. అందుచేత పోలిష్ సమస్యపై జరుగుతూ ఉండిన చర్చలకు మార్షల్ స్టాలిన్ ఒక నూతన దారి చూపవచ్చును.

పోలెండ్ విషయమై స్ర్పిస్కో లో మాలటోవ్ గావించిన అసందిగ్ధ ప్రకటన లండన్ వర్గాలలో సంతృప్తిని కలిగించిందని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

విషయ నిర్ణయసభ రహస్య సమావేశములో చెక్ విదేశాంగ మంత్రి, రష్యా విదేశాంగ మంత్రి వార్సా ప్రభుత్వానికి అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉండాలని ప్రతిపాదించిన తీర్మానం నిరాకరింపబడినదని యూఫిగా తెలుస్తూ వున్నది.

బ్రిటను, అమెరికాల ప్రతిఘటన

ఈ తీర్మానం మీద తీవ్రమైన, తీవ్ర చర్చ జరిగింది. మాలటోవ్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడం తమకు ఆశ్చర్యంగా ఉందని బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెన్ అన్నారు.

కార్యవర్గానికి వదలివేయవలసింది సమస్యను అంటూ జోలీబియా ప్రతినిధి సూచనను స్టెట్టినియస్, ఈడెన్‌లు అంగీకరించలేదు.

"నాలుగురాజ్యాల అంగీకార ఫలితముగా వీలైనంత త్వరలో పోలెండ్‌కు ప్రాతినిధ్యం లభించునని ఆశిస్తున్నాం" అనే సవరణను బెల్జియం విదేశాంగమంత్రి ప్రతిపాదించగా అందరూ అంగీకరించినారు.

పత్రిక విలేకరుల సమావేశంలో ప్రసంగించుతూ యాల్టా నిర్ణయం అమలు జరిగి లైరాల్యాధిపకుల ఆమోదాన్ని పొందినట్టి పోలిష్ ప్రభుత్వం ఏర్పడితేగానీ ఈ సభలో పోలెండుకు ప్రాతినిధ్యం ఉండదనీ విషయనిర్ణయసంఘం ఆ ప్రకారమే నిర్ణయించిందనీ స్టెట్టినియస్ తెలియచేసినారు. రక్షిత రాజ్యాలకు సాల్జస్టీన్ విషయం ఇంకా చర్చకు రాలేదని చెప్పినారు.

శాన్‌ఫ్రాన్‌సిస్కో సభలో చర్చ

శాన్ ఫ్రాన్‌సిస్కో, ఏప్రిల్ 27 : సంయుక్తరాజ్య ప్రతినిధుల సమావేశమున పోలిష్ ప్రజలకు ప్రాతినిధ్యం లేకపోవడము శోచనీయం అంటూ రష్యా విదేశాంగమంత్రి మాలటోవ్ నేటి సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించినారు. విషయ నిర్ణయ సభ యాల్టా ఒడంబడికను అమోదించుతూ నిర్ణయించిందనీ అంగువల్ల అక్కడ జరిగిన అన్ని నిర్ణయములకు బద్ధమై ఉండవలసి ఉంటుందనీ స్టెట్టినియస్ బదులు చెప్పినారు.

అమెరికా సూచనను బ్రిటన్ బలపరచినది.

గారీ పరిష్కారవిధానమును అంగీకరించలేదు, వెంటనే సమావేశము వాయిదా పడినది.

అమెరికా, చైనా, బ్రిటను, రష్యా విదేశాంగమంత్రులు వెంటనే సమావేశమై ఈ అధ్యక్షత సమస్యను పరిష్కరింప సమాలోచనలు జరిపినారు. ఒక గంటసేపు చర్చలు జరిగినవి. చివరకు ఎలాంటి నిర్ణయమూ ప్రకటింపబడలేదు.

అధ్యక్షత విషయములో స్టెట్టినియస్ అర్ధరాత్రివేళ సోవియట్ ప్రతినిధి వర్గ సభ్యులను కొంతసేపు నిలుపుకొని దీర్ఘంగా చర్చించినారు. అంతకుముందు అమెరికా ప్రతినిధివర్గ సభ్యులతోనూ చర్చించినారు. టామ్‌కోనల్లీ అమెరికన్ ప్రతినిధివర్గ సభ్యులు ఈ విషయం చాలా స్వల్పమైందన్నారు.

అధ్యక్షత విషయంలో మాలటోవ్ ఇంత పట్టువల పూనటానికి కారణం ఈ అధ్యక్షులే నూతన భద్రత సంఘానికి అధ్యక్షులు, అవుతారనే అభిప్రాయం కారణమని లండన్ వర్గాల అభిప్రాయం అని రాయిటర్ విలేఖరి తెలుపుతూ ఉన్నాడు.

తరువాత 46 రాజ్యాల ప్రతినిధుల సమావేశము ప్రారంభమైంది. రష్యా విదేశాంగమంత్రి మాలటోవ్ ఈడెన్ సవరణకు మరో రెండు సవరణలను ప్రతిపాదింప నుద్యమించినారు. కాని న్యూజిలాండ్ ప్రధాని పీటర్ ఫ్రేజర్ చైనా విదేశాంగమంత్రి సూంగ్, ఫిలిప్పీన్స్ న్యూబ్లా ప్రతినిధులు ప్రసంగించినమీదట తమ సవరణలను ఉపసంహరించుకొనినారు.

సమష్టి ప్రయత్నము ప్రపంచభద్రతా విషయములలో రష్యా ఎప్పుడూ చాలా సుముఖముగా ఉందనీ, అందరి మేలు కొరకూ, వివిధదేశాలమధ్య సామరస్యం కొరకూ తాను ఈడెన్ మధ్య మార్గాన్ని అంగీకరిస్తున్నామని మాలటోవ్ ప్రకటించగానే వారిని అభినందించడానికి అమెరికాప్రభుత్వకార్యదర్శి స్టెట్టినియస్ ఆత్రంగానల్లి గాఢంగా కరస్పర్శ గావించినారు.

అధ్యక్షత విషయమై అంగీకారము కుదిరినట్టు అధికారప్రకటన కూడా వెలువడింది. సర్వసభ్య సమావేశములకు వంతుల క్రమం ఆనుసరించి బ్రిటన్, చైనా, రష్యా అమెరికా ప్రతినిధులు అధ్యక్షతవహింతురు. అయితే అధ్యక్షత స్టెట్టినియస్ వహిస్తారు. మిగిలినవారు తమ హక్కును ఆయనకు డెలిగేట్ చేస్తారు. విషయనిర్ణయసభ కార్యవర్గం సమావేశముల అధ్యక్షతా ఇలాగే ఉంటుంది.

విషయనిర్ణయసభవారు కార్యవర్గంలో పథ్నాలుగు దేశాలకు సభ్యత్వం ఉండవలసిందిగా నిర్ణయించినారు. ఆస్ట్రేలియా, అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా బ్రెజిల్, కనడా, చిలీ, చెకస్లవేకియా, ఫ్రాన్స్, పరిషియా, మెక్సికో, హాలండ్, యుగస్లావియా ప్రతినిధులు కార్యవర్గంగా ఉంటారు.

విషయనిర్ణయ సభవారి సిఫార్సును అనుసరించి వైట్ రష్యా, యుక్రేనియన్ పబ్లిక్‌లు నూతన ప్రపంచ సంఘంలో ఆది సభ్యులుగా ఉండవచ్చునని అసెంబ్లీ నిర్ణయించింది. ఈ నిర్ణయమును అనుసరించి వైట్ రష్యా యుక్రేన్‌లను సమావేశమునకు ఆహ్వానించినారు.

సవరణలు సూచనలు

2 వ పారంలోజులలోగా సమావేశములో చర్చింపబడవలసిన సూచనలు, సవర 2 వ పేజీ చూడుడు

ఫ్రిస్కో సభకు మొదటి గండం గడిచింది

ఈడెన్ సమాధాన సూచనకు మూలటావ్ ఆమోదం

వైట్ రష్యా, యుక్రేన్‌లను ఆహ్వానింప అసెంబ్లీ నిర్ణయం

శాన్‌ఫ్రాన్ సిస్కో, ఏప్రిల్ 27 : సంయుక్త రాజ్యముల సభకు ఎవరు అధ్యక్షత వహించాలి అనే విషయం మీద నాలుగు అగ్రరాజ్యముల విదేశాంగమంత్రులలో అభిప్రాయభేదం ఏర్పడినందువల్ల సమావేశమే భగ్నమై పోతుందని ఇక్కడ అనుమానాలు ఏర్పడినవి. స్టెట్టినియస్ సమావేశం సుగింపువరకూ అధ్యక్షులుగా ఉండాలనే బ్రిటిషు ప్రతిపాదనను ప్రతిఘటించుచూ రష్యా విదేశాంగమంత్రి మాలటావ్ నాలుగురాజ్యాల ప్రతినిధులూ అధ్యక్షులుగా వుండి వంతులవారిగా సభకు అధ్యక్షత వహించవలె నన్నారు. తమ ప్రతిపాదనకు అంగీకరింపరాపోయిన సమావేశమును పిలిచిన నాలుగు రాజ్యాల కూటమినుంచి తిరిగిమించుకోవలసివస్తుందని మాలటోవ్ హెచ్చరించినారు. ఈడెన్ మధ్యమార్గంగా నాలుగురాజ్యాల మంత్రులూ అధ్యక్షులుగా ఉంటారనీ స్టెట్టినియస్ మాత్రము ఫర్మనెంటు అధ్యక్షులుగా ఉంటారని చెప్పినారు. ముందు మాలటావ్ గారి పరిష్కారవిధానమును అంగీకరించలేదు, వెంటనే సమావేశము వాయిదా పడినది.

అమెరికా, చైనా, బ్రిటను, రష్యా విదేశాంగమంత్రులు వెంటనే సమావేశమై ఈ అధ్యక్షత సమస్యను పరిష్కరింప సమాలోచనలు జరిపినారు. ఒక గంటసేపు చర్చలు జరిగినవి. చివరకు ఎలాంటి నిర్ణయమూ ప్రకటింపబడలేదు.

అధ్యక్షత విషయములో స్టెట్టినియస్ అర్ధరాత్రివేళ సోవియట్ ప్రతినిధి వర్గ సభ్యులను కొంతసేపు నిలుపుకొని దీర్ఘంగా చర్చించినారు. అంతకుముందు అమెరికా ప్రతినిధివర్గ సభ్యులతోనూ చర్చించినారు. టామ్‌కోనల్లీ అమెరికన్ ప్రతినిధివర్గ సభ్యులు ఈ విషయం చాలా స్వల్పమైందన్నారు.

అధ్యక్షత విషయంలో మాలటావ్ ఇంత పట్టువల పూనటానికి కారణం ఈ అధ్యక్షులే నూతన భద్రత సంఘానికి అధ్యక్షులు, అవుతారనే అభిప్రాయం కారణమని లండన్ వర్గాల అభిప్రాయం అని రాయిటర్ విలేఖరి తెలుపుతూ ఉన్నాడు.

తరువాత 46 రాజ్యాల ప్రతినిధుల సమావేశము ప్రారంభమైంది. రష్యా విదేశాంగమంత్రి మాలటోవ్ ఈడెన్ సవరణకు మరో రెండు సవరణలను ప్రతిపాదింప నుద్యమించినారు. కాని న్యూజిలాండ్ ప్రధాని పీటర్ ఫ్రేజర్ చైనా విదేశాంగమంత్రి సూంగ్, ఫిలిప్పీన్స్ న్యూబ్లా ప్రతినిధులు ప్రసంగించినమీదట తమ సవరణలను ఉపసంహరించుకొనినారు.

సమష్టి ప్రయత్నము ప్రపంచభద్రతా విషయములలో రష్యా ఎప్పుడూ చాలా సుముఖముగా ఉందనీ, అందరి మేలు కొరకూ, వివిధదేశాలమధ్య సామరస్యం కొరకూ తాను ఈడెన్ మధ్య మార్గాన్ని అంగీకరిస్తున్నామని మాలటావ్ ప్రకటించగానే వారిని అభినందించడానికి అమెరికాప్రభుత్వకార్యదర్శి స్టెట్టినియస్ ఆత్రంగానల్లి గాఢంగా కరస్పర్శ గావించినారు.

అధ్యక్షత విషయమై అంగీకారము కుదిరినట్టు అధికారప్రకటన కూడా వెలువడింది. సర్వసభ్య సమావేశములకు వంతుల క్రమం ఆనుసరించి బ్రిటన్, చైనా, రష్యా అమెరికా ప్రతినిధులు అధ్యక్షతవహింతురు. అయితే అధ్యక్షత స్టెట్టినియస్ వహిస్తారు. మిగిలినవారు తమ హక్కును ఆయనకు డెలిగేట్ చేస్తారు. విషయనిర్ణయసభ కార్యవర్గం సమావేశముల అధ్యక్షతా ఇలాగే ఉంటుంది.

విషయనిర్ణయసభవారు కార్యవర్గంలో పథ్నాలుగు దేశాలకు సభ్యత్వం ఉండవలసిందిగా నిర్ణయించినారు. ఆస్ట్రేలియా, అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా బ్రెజిల్, కనడా, చిలీ, చెకస్లవేకియా, ఫ్రాన్స్, పరిషియా, మెక్సికో, హాలండ్, యుగస్లావియా ప్రతినిధులు కార్యవర్గంగా ఉంటారు.

విషయనిర్ణయ సభవారి సిఫార్సును అనుసరించి వైట్ రష్యా, యుక్రేనియన్ పబ్లిక్‌లు నూతన ప్రపంచ సంఘంలో ఆది సభ్యులుగా ఉండవచ్చునని అసెంబ్లీ నిర్ణయించింది. ఈ నిర్ణయమును అనుసరించి వైట్ రష్యా యుక్రేన్‌లను సమావేశమునకు ఆహ్వానించినారు.

సవరణలు సూచనలు

2 వ పారంలోజులలోగా సమావేశములో చర్చింపబడవలసిన సూచనలు, సవర 2 వ పేజీ చూడుడు

వేవెలు రాయబారం విఫలమయినదా?

బ్రిటిషుప్రధాని మొండిపట్టు కారణం

రాజీనామా ఇస్తానని రాజప్రతినిధి హెచ్చరిక

లండన్, ఏప్రిల్ 27: వేవల్ ప్రభువు ఇంగ్లాండుకు వెళ్లిన కార్యం విఫలమైనదాయని సందేహం కలుగుతోంది. ఇండియా సమస్య విషయమై బ్రిటిషు యుద్ధక్యాబినెటుతో వారు జరిపిన రాయబారం యొక్క ఫలితం గూర్చి వారు చాలా నొచ్చుకొనుచున్నట్లు దోచుచున్నది. భారత ప్రతిష్టంభనను పరిష్కరించుటకు వేవెల్ సూచించిన పథకాను చర్చిలు, బ్రిటిషుయుద్ధక్యాబినెటు యితరసభ్యులు తీవ్రంగా ఎదిరించిరని తెలుస్తున్నది.

వేవెల్ ప్రభువు యీ వారాంతమున ఇండియాకు బయలుదేరదలచియుండిరి. కాని చర్చిల్‌ను నచ్చజెప్పేందుకు కడపటి సారిగా మరోప్రయత్నం చేసిచూడాలని అతడు తన ప్రయాణాన్ని ఒకవారం వాయిదా వేసెను.

డెయిలీ హెరాల్డుపత్రిక రాజకీయ విలేఖరి ఎర్నెస్టుజేగారు ఆ పత్రికలో యీలా వ్రాశారు. వైస్రాయి లార్డయ్యేటట్టు సెరవేర్చుకొనకపోతే ఇండియాకు బహుశా మరలుట జరుగవచ్చును. ఇండియా సమస్య పరిష్కారం విషయమై తానుచేసిన సూచనలయెడల బ్రిటిషు అధికారులు విముఖత చూపినందుకు వేవెల్ గారికి ఆశాభంగం కలిగినట్లు వార్తలు అందినవి. అయితే అధికారరీత్యా యీ విషయం గృహపడలేదు. ఇందుకు బాధ్యుడు ముఖ్యంగా చర్చిలే. క్రిప్స్ సూచనలకు మించి యితరమైన వేరే సంస్కరణ లేవీ యివ్వటానికి చర్చిలు ఒప్పుకోకయున్నాడు. భారతదేశ రాజకీయ పరిస్థితులను స్వయంగా తెలిసియున్న వేవెల్‌గారు రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగించాలనే ఆశతో నున్నారు. బ్రిటిష్ అధికారులు యీ విషయమై శ్రద్ధ జూపకున్నప్పటికీ వైస్రాయిగారు మాత్రం తన కార్యం సఫలపరుచుకోవాలనే ఆసక్తితో నున్నారు. బ్రిటిషు మంత్రివర్గమునకును వేవెల్‌గారికిని అభిప్రాయభేదాలు ఉండడంవల్ల వైస్రాయిగారు ఇండియాకు వెళ్లి కార్యభర్గంతో ఆలోచించిన మీదటే ఒక ప్రకటన గావింపబడును.

వేవెల్ రాజీనామా ఇస్తాడా?

వేవెల్ భవిష్యత్తుగూర్చి యిక్కడి రాజకీయ వర్గాలు తీవ్రంగా చర్చిస్తు 2 వ పేజీ తరువాయి

బందరులో 'లా' కాలేజి

ఆంధ్రవిశ్వవిద్యాలయ సిండికేటు

మదరాసు, ఏప్రిల్ 28: ఆంధ్రవిశ్వవిద్యాలయ సిండికేటు సమావేశము ఈనాడు సి. రామలింగారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. తాత్కాలికముగా మచిలీపట్నములో 'లా' కాలేజిని పెట్టడానికి నిశ్చయించినారు. దానికి కావలసిన ఏర్పాట్లు అన్నీ చేయడానికి బందరు మున్సిపల్ చైర్మన్ రమణయ్య నాయుడుగారిని కోరడము అయినది.

ఏలూరు ఛీమవరం కాలేజీలను జులయి మాసములో ప్రారంభించడానికిన్ని వాటిని యధావిధిగా నిర్వహించడానికి ఆఫిలియేటు చేసుకోడానికిన్ని అనుమతించినారు.

నెల్లూరులోఉన్న వెంకటగిరి రాజా కళాశాలలో వాణిజ్యశాస్త్రము పెట్టడానికి గవర్నింగ్ బాడి ఏర్పాటు అత్యావశ్యకమన్నా వీలులేదని నిర్ణయించారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయాభివృద్ధి

పునర్నిర్మాణ సంఘం చర్చ

మద్రాస్, ఏప్రిల్ 28 : ఆంధ్ర విశ్వవిద్యాలయ యుద్ధానంతర పునర్నిర్మాణ సంఘమువారు నిన్నటిదినము సమావేశము అయి ఈ దినమున అభివృద్ధులను గురించి చర్చించినారు.

(1) వైమానిక శిక్షణముకు సంబంధించిన వాతావరణ పరిశోధనలకు వేధశాలను నిర్మించి గణిత శాఖను పునర్నిర్మాణము చేయదలచినారు.

2. ఖనిజశాస్త్రమును తైలములు - ఆహార ద్రవ్యములు - మృణ్మయ ద్రవ్యములు - మొదలయినవాటి అభివృద్ధికి గానూ ఆయాప్రాంతాలలో అధ్యాపకులు సంచారముచేసి పరిశోధనలు చేస్తారు. 3. ఫలవృక్షకృషి 4. రసాయన శాస్త్రవిషయక ఉన్నత పరిశోధనలు.

5. గ్రంథాలయ భవనాభివృద్ధి.

6. జ్యోతిషాయుర్వేద శాస్త్రాభ్యాసానికి సంస్కృతాన్ని ప్రాచీనపద్ధతిని అభ్యాసము చేయడానికిన్ని ఏర్పాటుచేస్తారు.

7. దేహవ్యాయామశాల వృద్ధి సంస్థల నిర్మాణము.

నౌకా, విమాన ఇంజనీరింగు కళాశాల

ఆంధ్రయూనివర్సిటికి రు 35 లక్షల గ్రాంటు

మద్రాసు, ఏప్రిల్ 28 : ఆంధ్రవిశ్వవిద్యాలయమువారిచే నెలకొల్పబడనున్న నౌకా, విమాన ఇంజనీరింగు కళాశాలకు గాను ప్రభుత్వమువారు రు 35 లక్షలు గ్రాంటు చేసినట్లును, త్వరలో విశాఖపట్టణమునందు కళాశాల స్థాపన జరగనున్నట్లును తెలియుచున్నది.

ఆంధ్రదేశమున రాక్షసి బొగ్గుగనులు

ఆంధ్ర పరిశ్రమాభివృద్ధి కవకాశం

మద్రాసు, ఏప్రిల్ 28 : ఆంధ్రదేశము నందు గోదావరినదీతీర ప్రాంతములలో విస్తారమైన రాతిబొగ్గును పరభరా చేయగల గనులున్నవని భూగర్భశాస్త్ర శ్రేణుల పరిశోధనలవలన తెలియవచ్చినది. నిజాం ప్రభుత్వమువారికి చెందిన సింగరేణి కాలియర్యలలో తన్ప ఆంధ్రదేశమున మిక్కిలి రాతిబొగ్గు లభించుట ప్రదేశము ఇదివరలో కనిపెట్టబడలేదు. గోదావరి డెల్టాలో లభించెడి బొగ్గువలన ఆంధ్రదేశములో పరిశ్రమలు అనారముగ అభివృద్ధి చెందుటకు అవకాశము చేస్తుందని విషయజ్ఞు లభిప్రాయపడుచున్నారు.

ఆంధ్రవైతాంగ విద్యాలయం

నిడుబ్రోలు, ఏప్రియల్ 27: ప్రత్యేకముగా నిర్మించిన గాంధీనగరులో ఆంధ్ర వైతాంగ విద్యాలయ ప్రారంభోత్సవము శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతక్రింద జరుపబడెను.

శ్రీయం. భక్తవత్సలం, అయ్యదేవర కాళేశ్వరరావు, ఆచార్యరంగా, భారతీదేవి రంగా, పెండేపాటిరాములు తదితర నాయకులు వచ్చిరి.

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం విన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. కివ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు చేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక 'ప్రెగ్నాల్' సీసాలో 7 మోతాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
పి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

5-వ వారము దిగ్విజయ యాత్ర
ప్రభాకరు వారి

కర్ణ (హిందీ)

(డైరెక్టరు:—బాల్జి పెండార్కర్)

తారాగణము :

పృథ్వీరాజ్, సాహుమోడక్, దుర్గాకోటె, తదితరులు.

వెల్లింగ్టన్ (మద్రాసు)

ఆబాలగోపాలము చూచి ఆనందింపవలసిన చిత్రము.

రు. 1—14—0, రు. 2—6—0 శిట్లు ముందుగా రిజర్వుచేయబడును.

టెలిఫోను ద్వారా రిజర్వేషను అంగీకరింపబడదు.

ఫేమస్ ఫిలిమ్సు సర్క్యూట్‌వారి రిలీజు.

టెండరు

బెజవాడ మునిసిపాలిటీ.

బెజవాడలో 11-7-45 మొదలు 30-7-45 వరకు కృష్ణాపుష్కరం వున్నందులకు సెంట్రల్ యాక్టిక్ లైటింగు, పెట్రోమాక్సు లైటు లైట్లు అమర్చుటకు సీలువేసిన టెండర్లు 8-5-1945 వరకు కోరబడుచున్నవి.

కమీషనర్,
బెజవాడ మునిసిపాలిటీ.

నోటీసు

నాకుమారుడు కొనిజేటి వెంకట సుబ్బారావు దుర్వ్యసనముల కలవాడనుమారు నాల్గునెలబుటుండి రాత్రాలుగా తిరుగుచున్నాడు నాకున్న ఆస్తియావస్తు నాస్వార్జితమైనందున పరస్త్రీయందు నాకుమారునకు యెట్టి హక్కులున్నూ లేవు. నా ఆస్తులను విక్రయించుటకుగాని తనఖా పెట్టుటకుగాని అతనికి అధికారంలేదు గనుక అతను చేసే అప్పులు నమ్మకాని నా ఆస్తినికాని bind చేయవు గనుక ఎవరున్నూ అతనికి అప్పులిచ్చి మోసపడకుందురను నమ్మకంతో యీ ప్రచురణ చేయడమైనది.

కొనిజేటి వెంకయ్య,
బెజవాడ.

నోటీసు

కర్నూలు జిల్లా డోను తాలూకా వెల్దుర్తిపోస్టుకు చేరిన శ్రోత్రియం బోయినపల్లె గ్రామము కాపురస్తుడైన అనుములస్వామిశెట్టి కుమార్డు అనుములసుబ్బరామచంద్రయ్యశెట్టి యిటీవల సుమారు ఒక సం॥రముగా దురునడతలలో ప్రవేశించి దురువ్యాపారములు చేయుచూ వేశ్యలకు ఖర్చుపెట్టుచూ నా యింటి ద్రవ్యము పాడుచేస్తూవున్నందున 27-2-1945 తేదీనరికి దురునడతలకు అతడు స్వంతముచేసిన బాకీలున్ను, అతని పెండ్లికిన్ని కుటుంబమునకున్న నావల్ల చేయబడిన కుటుంబబాకీలలో అతని ¼ భాగమునకు అయిన బాకీకిన్ని కలిసి రు 3,500 లు అతడు తీర్చుటకు శక్తిలేనందున పదరు బాకీలు సేవ తీర్చుటకు స్థిరాస్తి అప్పగించునందున నా యావత్తు కుటుంబాస్తియందు, అతనికిగల ¼ భాగమున అతనికి తండ్రిఅయిన నాకున్న నాకు అవిభక్త రెండవకుమారుడున్న అతనికి అవిభక్త తమ్ముడున్ను అయిన అనుముల లక్ష్మీనారాయణశెట్టికిన్ని 27-2-1945 తేదిన హక్కునవదలుకొని హక్కు విడుదలదస్తావేజును వ్రాయించి డోను సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టరు చేయించి యిచ్చి వుంటున్నాడు. గనుక అనికి మా కుటుంబాస్తి యందు యేలాటి హక్కు లేదనిన్ని అతనికి లోకులు యేలాటి బాకీలు యిక్కడకూడదనిన్ని అట్లు మించి యేదయినా అనికి అప్పులు యిచ్చినయెడల మా కుటుంబాస్తి అందులకు జవాబుదారు వుండదనిన్ని సకలమయిన వారికి ఇండిషిముగా తెలుపడమైనది.

డోను తాలూకా శ్రోత్రియం, బోయినపల్లె గ్రామము. 21-3-1945. } అనుముల స్వామిశెట్టి,

రిజర్వు బ్యాంక్ ఆఫ్ యిండియా

సెంట్రల్ ఆఫీసు,
బొంబాయి.

నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 8-6-1945 నుండి 30-6-1945 వరకు (రెండుకోర్టులు సహా) యీ బ్యాంకు వేరు సిస్టర్లు మాయబడి ట్రాన్సఫరులు రిజిస్ట్రేషను నిలిపివేయుంచబడును.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ట్రెయిన్ సర్వీసు

ఇప్పుడు మద్రాసు (సెంట్రల్) నుండి బాత్తేరుకు నడుచున్న నం 9 రు ప్యాసెంజరుబండి డి. ఎస్. రైల్వేలోని కుద్దాగోడు వరకు పనిచేయును. ఈవిభాగంగా మార్పుచేయబడిన మొదటిబండి మద్రాసు (సెంట్రలు నుండి) 1945 ఏప్రిల్ 30-వ తేదీన నం 9 రు పాసెంజరుగా బయలుదేరును.

ఇప్పుడు బాత్తేరునుండి మద్రాసు (సెంట్రల్) కు నడుచున్న నం 22 రు ప్యాసెంజరుబండి 1-5-1945 నాయితుకు కుద్దాగోడునుండి బయలుదేరును.

ఈ ప్రత్యేకమైన నం. 9 & 22 ప్యాసెంజరు బండ్లతాలూకు టైమింగులలో మార్పు ఏమియు లేదు.

గంటలపంచాంగం

పార్థివ సం॥ నిజవైశాఖ బ॥ ద్వితీయ 1945 సం॥ఏప్రిల్ 29 ఆదివారం

బ॥ ద్వితీయ సా 6-41అమా పూర్తి వర్జ్యం ప 10-29 మొ 12-13 వరకు

బ॥ తృతీయ ఏప్రిల్ 30 సోమవారం పార్థివ సా 7-53 అమా ఉ 8-7 వర్జ్యం ప 2-8 మొ 3-48 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ నిజవైశాఖ బ॥ ద్వితీయ ఆదివారము

పూహాగానం

రాజప్రతినిధి వేవెల్ ప్రభువు ఇండియానుంచి ఇంగ్లండుకు పయనమైనపుడు ఇండియాలోను ఇంగ్లండులోకూడా త్రీవారిప్రయాణోద్దేశాన్ని గురించి పలువిధములైన వూహాలు బయలుదేరినవి. రాజప్రతినిధి ఇంగ్లండునుంచి మళ్లీ ఇండియాకు బయలుదేరబోతున్న సమయంలో తిరిగి అదేవిధంగా వూహాగానం బయలుదేరింది. వేవెలుప్రభువు ప్రధానంగా భారత రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించే నిమిత్తమే ఇంగ్లండుకు బయలుదేరినాడనీ, యుద్ధ విషయాలు, సైనిక వ్యవహారాలు చర్చించడం అంతటి ప్రధానాంశం కాదనీ కొందరన్నారు. వేవెల్ ప్రభువు ఇండియా కార్యదర్శి ఎమెరీగారితో భారతరాజ్యాంగ సమస్యనుగురించి పైనాంది సముచర్చలు సాగిస్తున్నాడనీ, పరిష్కార మార్గమేదో వొకటి సాధించనిదే వేవెల్ ఇండియాకు తిరిగిరాడనీ, అందుచేతనే లండనులో వారి సుకాము అనుకున్నదానికంటె దీర్ఘమవుతున్నదనీ వార్తా విలేఖరులు సూచించినారు. క్రిప్సుప్రణాళికను పునరుద్ఘాటించడం తప్పితే వేవెల్ ప్రభువు కొత్తగా భారతీయులకు తేగల సందేశమేమీ వుండదని మరికొందరన్నారు. వేవెలు ప్రభువు ఇండియాకు బయలుదేరి రావటానికి కనీసం సుమారొకవారమైనా పట్టుతుందని వ్రాస్తూ, లండనులోని 'డెయిలీ హెరాల్డు' పత్రిక మరికొన్ని వివరాలను కూడా తెలియచేసింది. భారత ప్రతిష్టంభనా నివారణకై వేవెలు ప్రభువు చేసిన సూచనలకు బ్రిటిషుమంత్రివర్గము పూర్తి సుముఖులుగా లేకపోవటంచేత వేవెలు ప్రభువుకు ఆశాభంగము కలిగిందనీ, ఇండియా కార్యదర్శితో చాటాపు అనుదినమూ సంభాషణలు జరిగినవిగాని ఫలితము మాత్రం శూన్యమనీ, క్రిప్సు ప్రణాళికను మించి ఒక్క చిన్న మెత్తయినా ముందుకు వెళ్లటానికి బ్రిటిషు ప్రధాని అంగీకరించడం లేదనీ, లండనులోని అధికార వర్గాలవారి అభిప్రాయం మేమైనప్పటికీ, వేవెలు ప్రభువు ఏదో విధంగా భారత ప్రతిష్టంభనా పరిష్కారం జరగవలసనే పట్టుదలతో పనిచేస్తున్నాడనీ ఈ పత్రిక ప్రకటించుతున్నది. భారత సమస్యా పరిష్కారానికి తమ సూచనలను చేటినిగాని బ్రిటిషు ప్రభుత్వం అంగీకరించని పక్షంలో వేవెలు ప్రభువు ఇండియాకు తిరిగి రావటం మానుకోవచ్చు నని చెబుతూ తటిపరకు కూడా కొందరు విలేఖరులు వెళ్లినారు. రాజప్రతినిధికీ, బ్రిటిషు ప్రభుత్వాధికారులకూ విభేదములు జనించిన మాటు వాస్తవముకాదని అధికార వర్గాలవారు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఇదిగాక ఇంకా అనేకము గా యీ విధ ప్రస్తావనలు సాగుతున్నవి. ఇవన్నీ ఏమైనప్పటికీ, వేవెలు ప్రభువు తన పర్యటనలో సంపాదించుకొనదగిన సమాచారమంతా సంపాదించుకొని ఇండియాకు తెస్తున్నాడని ఆశించే వారికి నిరాశకాలైన ఈ వదంతులు నిరుత్సాహాన్ని కలిగించక తప్పదు.

కామన్సులో ఎమెరీగారు సభ్యుల ప్రశ్నలకొనంగిన సమాధానాలనుబట్టి మారిన పట్టయితే ప్రస్తుతంలో భారత పరిస్థితులందు ప్రధానమైన మార్పులేమీ రావన్న ధోరణే వారిమాటలలో ప్రతిబింబిస్తున్నది. కేంద్రశాసన సభయొక్క నియోజక వర్గాన్ని ఎక్కువ చేయవలెనని సూచిస్తూ పార్లమెంటు సభ్యుడు వైస్రాయిగా రడిగిన ప్రశ్నకు ఇండియాకార్యదర్శిగా క్రింది విధంగా జవాబుచెప్పినారు: "భారతదేశ వ్యవహారాలతో ఒక వేళ నూతన పరిస్థితులేవైనా ఉదయించేట్లయితే ఇదొక్కటే కాదు. అనేకమైన ఇతరసమస్యలు కూడా ఆలోచించవలసి వుంటుంది. ఈ (నియోజకగణం) విషయమై త్వరగా ఆలోచించటానికి వీలుండును." ఈమాటలనుబట్టి బ్రిటిషు ప్రభుత్వంవారు భారతపరిస్థితులందిప్పట్లో ముఖ్యమైన మార్పేదీన్నీ తలపెట్టడంలేదని స్పష్టమవటంలేదా?

అంతేకాదు, ఎమెరీగారు నిన్న రాత్రి కాన్సర్వేటివు సభ్యుల సభలో మాట్లాడుతూ భారత సమస్యను పార్టీ వ్యవహారంగా చేయటం ప్రమాదకరమనిన్నీ, యుద్ధం గెలవటముగానీ, వోడటముగానీ ఎంత ముఖ్యమో భారత సమస్యా పరిష్కారంకూడా అంత ముఖ్యమేననిన్నీ ప్రకటించారు. ప్రపంచశాంతిని గురించి మాట్లాడవలసినప్పుడు యుద్ధంలో విజయమెంత ముఖ్యమో, భారత ప్రజాశయాలను తృప్తిపరచడం కూడా అంత ముఖ్యమన్నమాట యథార్థమే. అందుకు సందేహం లేదు. అయితే, ఎమెరీగారు ఇదేఅర్థంతో ఈ మాటలను ఆడివుండరు. భారత సమస్యా పరిష్కారం అంత సులభమైనది కాదనిన్నీ, అందుచేత ఎన్నటికో సావకాశంగా జరగవలసిందే గాని త్వరపడినందువలన ప్రయోజనం లేదనే అర్థంలో వారా మాటలను అనివుంటారు. వలసరాజ్య విధానాన్ని గురించి బ్రిటిషు కార్మిక మంత్రి అట్లీగా రిటీవల వెలిబుచ్చిన అభిప్రాయాలు కూడా పైఅభిప్రాయాన్నే బలపరుస్తున్నవి. శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో పాల్గొనే మిత్రరాజ్యాలతోబాటు ఇండియాకు సరిసమాన ప్రతిపత్తి వున్నదని ఎమెరీగారు కామన్సు సభలో ఎలుగెత్తి చాటడమేమో, శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో భారత స్వాతంత్ర్యసమస్యా ప్రసక్తే వుండదని ప్రభుత్వ ప్రతినిధులైన సర్ రామస్వామి మొదలియారుగారు ప్రకటించడమేమో! ఈ రెంటికీ సమన్వయం కుదరటానికి వీలున్నదా? ఖిలప్రపంచశాంతి సంస్థాపనను గురించి యూనద్విషయములను చర్చించటానికి ఏర్పడిన శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో భారత స్వాతంత్ర్య సమస్యే చర్చకు రాబోలులేనప్పుడు ఇండియాకు తక్కువ మిత్రరాజ్యాలతోబాటు సరిసమాన ప్రతిపత్తి కలదనటంలో చిత్తశుద్ధి వున్నదని విశ్వసించగలమా? వీటన్నిటిని బట్టి చూడగా, చర్చిలు, ఎమెరీలు అధికారంలో వున్నంతవరకూ చేజీతులు భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని కట్టబెట్టరనీ, పరాధీనభావం వదలి భారతీయులు స్వయంకృషి చ్యాలా స్వాతంత్ర్యాన్ని సాధించేటందుకు కృతనిశ్చయులు కావలసివుంటుందనీ స్పష్టపడగలదు.

ఆస్ట్రియాలో అమెరికన్ల ప్రవేశం

జర్మనీ రెండు చెక్కలై పోయింది

పారిస్, ఏప్రిల్ 27: అమెరికా 3-వ సైన్యం బలగాలు నిన్న సాయంత్రం అరుగంటలకు ఆస్ట్రియాలో అడుగుపెట్టాయి. 11-వ కవచదళం ఆగ్నేయంగా 9 మైళ్ళు పురోగమించి, ఆస్ట్రియా, జర్మనీ, చెకస్లోవాకియా దేశాల సరిహద్దులు కలుసుకొనే చోటుకు 2 మైళ్ళు దక్షిణాన ఆస్ట్రియా సరిహద్దును దాటాయి.

రష్యనులూ, అమెరికనులూ లీప్జిగ్ సమీపంలో కలుసుకోవడంవల్ల జర్మనీ రెండు చెక్కలై పోయింది.

ఇప్పుడు మూడు మిత్రసేనలు జర్మనుల దక్షిణదుర్గంపైకి దూసుకుపోతున్నాయి. జర్మను లక్కడ చివరి నిరోధానికి ఏర్పాట్లు చేసుకోకముందే ఆ దుర్గాన్ని పట్టుకోవాలని ఉద్దేశం.

పాటన్, పాచ్ సేనాదళ బలగాలు మ్యూనిక్‌కు 40 మైళ్ళలో ఉన్నాయి. పాటన్ 11-వ కవచదళాలు లింజ్ మీదికి విజృంభిస్తున్నాయి. అటు వియన్నానుంచి దుంబు కురుకుతున్న రష్యనులు కూడా లింజ్ మీదికే వస్తున్నారు.

వైరృతిస, కాన్‌స్టన్స్‌లో ప్రవేశించిన ఫ్రెంచిబలగాలు జర్మనులను తూర్పుదిశకు తరిమికొడుతున్నాయి.

ఈశాన్యాన, కాల్బలదళాలు చెకోస్లావియాలోకి 6 మైళ్లువిజృంభించి, ఈజెర్‌కు ఉత్తరాన 2 మైళ్ళలో ఉన్న ఒక ప్రదేశం చేరాయి.

ఎల్బీనది 200 మైళ్లమేర బ్రిటిషు అమెరికను సేనల వశంలో ఉంది.

జర్మను సైనిక వ్యాఖ్యాత లెఫ్టినెంటు జనరలు కర్ట్ డిట్మార్ మాగ్డెబర్గు లోబడినట్లూ యుద్ధం ఇక కొద్దిరోజులలో ముగిసిపోతుందనీ, హిట్లరు బర్లిన్ లోనే మరణిస్తాడనీ చెప్పినట్లూ తెలుస్తోంది.

ప్యాసెంజా మిత్రవశం

లండను, ఏప్రిలు 27: మిలాన్‌కు పోయే ప్రధానమార్గంమీద విజృంభిస్తున్న 5-వ సైన్యం ప్యాసెంజాను పట్టుకొన్నట్లు తెలుస్తోంది. ఈ సైన్యం తాలూకు ఇతర బలగాలు గర్డాసరస్సుకేసి పోతున్నాయి.

మిత్రసేన కలయిక

(1 వ పేజీ తరువాయి)

పశ్చాత్ అమెరికన్, రష్యన్ సేనల సంధింపు జరిగింది.

లీప్జిగ్ నగరానికి 30 మైళ్లు ఈశాన్యంగా వున్న టోర్గాపట్టణం రష్యనుల వశమైంది. రష్యన్, అమెరికన్ సేనల సంధింపు జరిగిన ప్రాంతంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు: కడ్డం నూసిన ఒక అమెరికన్ లెఫ్టినెంటు, ఒక రష్యన్ సైనికుడు ఎల్బ్‌నది సమీపంలో సుబోర్గాపట్టణంవద్ద కలుసుకున్నారు. "రష్యన్ సైనికుణ్ని కలుసుకున్నానేగాని, అతడితో ఏమి మాట్లాడాలో నాకు తెలియలేదు." అని అమెరికన్ లెఫ్టినెంట్ తెలియజేస్తున్నాడు.

వీరిద్దరూ శిథిలావస్థలోవున్న ఒక వంతెన దూలాలపై కూచున్నారు. "వీళ్ళపై దరిచి, 'హల్లో' అని కరస్పర్శమాత్రం చేశాను." అని కూడా ఇతడు అంటున్నాడు.

మిత్రసేనల ఎల్లలు

ప్రాంక్ఫర్టు దిశలనుంచి ఇంత బ్రహ్మాండమైన సైన్యం కలుసుకున్నది కాబట్టి, వీరిని అగుపాజ్జలలో వుంచడం చాలా క్లిష్టమైన సమస్యే. ఏయే సేనలు ఏయే ప్రాంతంలో వుండవలసిందీ ఎల్లలు ఏర్పాటుచేశారు. ఈ ఎల్లలను సు. న. లు తప్పకుండా పాటించాలనే పరతులేదు. జర్మనీ, ఆస్ట్రియా, చెకోస్లోవాకియాలను పూర్తిగా వశపరుచుకునేవరకు, ఈ పిల్లల పాటింపు విషయంలో మానీ మానవట్లు వుండక తప్పదు.

మిత్రసేనల సంధింపు ఇంకా ఐదు కొత్త స్థానాలలో జరిగే అవకాశంకూడా వున్నదని లండన్‌నుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి జఫరీహార్ వ్రాస్తున్నాడు: 1. బర్లిన్‌కు పశ్చిమంగా 2. ఆస్ట్రియా రంగంలో 3. బర్లిన్‌కు ఉత్తరంగా వెర్లిన్‌బర్గు రాష్ట్రంలో 4. ఇజిలియాన్ రంగంలో 5. బవేరియన్ పర్వతప్రాంతంలో.

బవేరియన్ పర్వతప్రాంతంలో రష్యన్ మిత్రసేనల నలయిక యూరప్‌యుద్ధంలో ఆఖరుదశలనే చెప్పవచ్చు.

బాపట్లలో వ్యవసాయకళాశాల

మద్రాసు, ఏప్రిలు 28: బాపట్లలో వ్యవసాయ కళాశాలను స్థాపించనున్నట్లు ఖాయమేనని రూఢిగా తెలుస్తూఉంది.

మార్షల్ పెటైన్ అరెస్టు

ఫ్రెంచివర్గాలలో భావాలు

పారిస్, ఏప్రిల్ 27: మార్షల్ పెటైన్‌కు ఆనవభరంగా సౌకర్యాలు కలిగిస్తున్నారని ఫ్రెంచి ఎడిమపక్షపు పత్రికలు కోపంతో వ్రాశాయి. పెటైన్ నాయకుడు నట్టుచస్తుడుకాకుండా జతగిండనీ, ఇరవై రోజులపల్లు లేపు ఆదివారంజరిగే ఎన్నికలలో ఏమి మార్పులు సమ్రాజ్యాలనీ, పెటైన్ అంతేగూ, విచీ ఆశకూలంతేగూ సామిఘాతి గలవారు కొందరున్నట్లుందనీ ఆ పత్రికలు వ్రాశాయి.

పెటైన్‌ను నిర్బంధించి ఉంచిన కోటకు 3 పోలీసుదళాలు కాసలా కాస్తున్నాయి. కోటచుట్టూరా ఎత్తయిన పెద్ద గోడఉంది. ఆయనకు రెండు గదులు ఇచ్చారు. ఆ గదులముందే విచారణస్థలం ఉంది. కిటికీచువ్వలు సిమెంటుతో బాగా బిగింపబడినాయి. పడుకొనేందుకు ఒక బల్లా, ఒక మేజా, నాలుగైదు కుర్చీలూ ఇచ్చారు. గోడల మీద అలంకారం లేమీ లేవు.

పెటైన్ ఆ గదిలోకి వెళ్ళడం తోడనే జనరల్ డిగాల్ ఫోటో నొకదానిని తీసుకొచ్చి గోడకు కొట్టమన్నాడు.

పెటైన్‌కు మరణశిక్ష వేయడం తప్పనన్, కాని పెద్దవాడవడంవల్ల కనికరించవలసిందిగా జూరీని అడుగుతానన్ని ప్రాసిక్యూటర్ చేసిన ప్రకటన కొందరికి కోపం కలిగించింది.

ఫ్రాన్సు పతనమైన నాడు ప్రధానిగా ఉన్న పాల్ రేనాడ్, అంతకు ముందు ప్రధానిగా ఉన్న డలాడియర్, పూర్వం సర్వసైన్యాధిపతిగా ఉండిన జనరల్ గామెలిన్ జర్మనీ నుంచి స్విట్జర్లాండు చేరినట్లు పారిస్ రేడియోలో చెప్పారు. వీరు ఫ్రాన్సుపతనంనాటి నుంచీ జర్మనుల స్వాధీనంలో ఉన్నారు.

ఇటలీలో తిరుగుబాటు

(1 వ పేజీ తరువాయి)

లాను నగరపు రేడియో ప్రకటించుచున్నది. ఉత్తర ఇటలీలో జర్మను సైనికబలము విస్తరించకుండా అచటి ఇటాలియను దేశభక్త దళములు ఆ జర్మను పటాలములపై తీవ్రంగా తిరుగు బాటు చేయుచున్నవి. జర్మను సైన్యములు యీ తిరుగుబాటులో ఏమి చేయవలెనో, తెలిసికొనుటకు జర్మనుఅధికారుల ఉత్తరువుల కొరకు ఎదురు చూచుచున్నవి.

మిత్రసేనలు జినోవా నగరంలో ప్రవేశించినవని నేడు మిలాను రేడియో ప్రకటించినది.

మిత్రసేనలు జినోవా నగరంలో ప్రవేశించక పూర్వమే, ఇటాలియను దేశభక్త దళములు నగరంలో చాలా భాగమును ఆక్రమించుట వల్ల మిత్రసేనలు సులభంగా నగరంలో ప్రవేశింపగల్గెను.

వెనిసు నగరంలోను, మిలానునగరంలోను ఇటాలియను దేశభక్త దళములు ఇప్పటికే స్థానబలమును బాగా సంపాదించినవి.

ఉత్తర ఇటలీలో జర్మను సేనలపై తిరుగుబాటు చేయుచున్న ఇటాలియను దేశభక్త దళములు కోమో మొదలుకొని డొమెడోసోలావరకు 48 మైళ్లవరకు విస్తరించి ఆప్రాంతమును యావత్తు వశపరచుకొన్నవని రోము రేడియో ప్రకటించెను. మిలానుకు 10 మైళ్ల దూరములో నున్న మోంజాపట్టణము శత్రువశమునుండి విమోచింపబడినది.

ఉత్తర ఇటాలియను జాతీయ విమోచన కమిటీ ఆ ప్రాంతంలో తాత్కాలిక ప్రభుత్వాధికారమును చలాయించవచ్చునని అనుమతి యొసంగబడినట్లుగా రోము నగరమునుండి రాయిటరువార్త యొకటి వచ్చినది.

ముస్సోలినీ, పావొలినీ, ఫారినాసీ గార్లు కోమో పరిసరాలలో తీరమున ఉన్న జెర్సో వద్ద రవాణా సుంకముల వసూలు చేసే ఘటవర్గముచే అరెస్టు చేయబడినట్లు జాతీయ ఇటాలియను విమోచన కమిటీ నేటి రాత్రి మిలాను రేడియోలో ప్రకటించెను.

ముస్సోలినీకి మరణదండన విధించు విషయమై హైకోర్టు యెదుట న్యాయవిచారణ జరుగవలెనని రోములోని పట్టికు ప్రాసిక్యూటరను పెర్లింగరు కోరెను.

గ్రాజియానీ అరెస్టు చేయబడెను

సుసులోనీయొక్క ఫాసిస్టు సేనలకు సర్వసేనానిగా నుండినట్టియు సైనికశాఖా మంత్రిగా పనిచేసినట్టియు మార్షలు రుడోల్ఫో గ్రాజియానీ ఖైదీగా పట్టుకోబడెనని నేటిరాత్రి మిలాను రేడియో ప్రకటించెను.

ముస్సోలినీభార్యయైన రాకేలు ముస్సోలినీ స్విజర్లాండు చేశంలోనికి ప్రవేశించవలెనని ప్రయత్నించింది. కాని ఆమెను స్విజర్లాండులోనికి రానీయలేదని స్విజ్లాండు రేడియో ప్రకటించుచున్నది.

ఫాసిస్టులందరు నేడో రేపో లొంగిపోవాలి

ఇంకా అరెస్టు కాకుండా స్వేచ్ఛగా తిరుగుచున్న ఫాసిస్టులందరు నంటనే తమంతట తాము జాతీయ ఇటాలియను విమోచనకమిటీ ప్రభుత్వానికి కారులు లొంగిపోవలెనని మిలాను రేడియో నేడు ప్రకటించింది.

వేవెల్ రాయబారం

(1 వ పేజీ తరువాయి)

న్నది. వేవెల్ ప్రభువు ఇండియాకు తిరిగి వెళ్ళకుండుటకే నిశ్చయించుకొంటూనని కొందరు అనుకొంటున్నారు.

ఈ ప్రయత్నం ఫలించక పోవడం వల్లనే వేవెల్ ప్రభువు వైస్రాయి పదవికి రాజీనామా వ్రాసియుంచాడనే వార్తలు వినబడుటానికి అవ్వడం కలిగిందని కొందరు చెబుతున్నారు. భారతీయ కోర్కెలను పరిష్కరించాలని వేవెల్ ప్రభువు పట్టు పట్టడమువుటవల్ల భారత ప్రజలకు ఆయన పయనపు గౌరవం భావం పెచ్చుగలదు.

విభేదాలు కలిగిన వార్త నిజంకాదట

లండన్, ఏప్రిల్ 27: ఇండియా పరిపాలనగూర్చి వేవెల్ ప్రభువు బ్రిటిష్ కాబినెటు అధికారులతో జరుపుకున్న సంభాషణల విషయమై అధికారరీత్యా ఏలాటి వివరణలుగాని, ప్రకటనగాని వెలువడని కారణమున ప్రజలలో ఊసులు ఎక్కువ అవుతున్నాయి. భారతప్రతిష్టంభనను అంత మొనర్చటానికి పాటుపడుతున్న సంభాషణలు వేవెల్ ప్రభువు ఆశించినరీతిని సఫలంగా సాగలేదని వారి మధ్య విభేదాలు ఏర్పడ్డాయనీ యీదినం డెయిలీ హెరాల్డు పత్రికలో ప్రకటితమైనట్లు రాయిటరు రాజకీయ విలేఖరి తెలుపుచున్నాడు. కాని అధికార వర్గాల వార్తలుబట్టి యీ సంభాషణలు కొలది రోజులలోనే తేలిపోగల సమస్యలని మొదటినుండి ఎవరూ అనుకోలేదనియు, సర్వవిషయములు సాకల్యంగా చర్చించుటకు కొన్ని వారాలపాటు వారు ఇంగ్లాండులో ఉండవలసి వచ్చునని అనుకున్నారనీ తెలుస్తోంది. గనుక యీ సంభాషణలు భగ్నమైనవని గాని, విభేదాలు ఏర్పడ్డాయనిగాని తెలపడం భావ్యంకాదు. ఈ సంభాషణలు బహుశా యింకా కొన్నాళ్లు సాగవచ్చు.

వేవెల్ ప్రభువు గత వారమునసే ఇండియాకు ప్రయాణం కాదలచెననిగాని విభేదాలు ఏర్పడినందువల్ల తన ప్రయాణం వాయిదా వేసుకొన్నాడనే సంగతిగాని నిరాధారమైనది.

సంభాషణల విషయమై బహిరంగ ప్రకటన త్వరలో వెలువడునని నిర్ధారణమైన వార్తలేదు. వేవెల్ ప్రభువు ప్రకటన అతడు ఇండియాకు వెళ్లినదాకట చెప్తాడని ఊహింపబడుచున్నది.

పార్లమెంటులో యిట్టి ప్రకటనను ప్రధానిగాని లేదా ఇండియా కార్యదర్శిగాని వెల్లడిస్తాడు.

ఇండియాను రాజకీయపార్టీల తగవులకు వదలలేము

బర్మింగుహాము, ఏప్రిల్ 27: ఇండియాను రాజకీయ నాయకులపార్టీ తగవులకు పాల్జేయటానికంటె వేరే ఎక్కువ హాని ఉండబోదని ఇండియా కార్యదర్శి అమెరీగారు యీదినం యిక్కడ కన్సర్వేటివుల సభలో ప్రసంగిస్తూ చెప్పాడు. ప్రపంచంలో శాంతి సౌఖ్యము స్థాపించుటకుగాని యీ మహాసంగ్రామ ఫలితంయిటో అటో డేలేందుకుగాని ఇండియా రాజ్యాంగ సమస్యలు సరియైన మార్గంలో పరిష్కారం కావడం ముఖ్యమని అమెరీగారు నుడివారు.

విన్సన్ ప్రభువు వైస్రాయి అవుతాడా?

లండన్, ఏప్రిల్ 27: విన్సన్ ప్రభువు ఇండియా వైస్రాయి అవుతాడని వ్యాపించిన వార్తలను అధికారవర్గాలలో ఎవరూ భృసపరచక త్రోసివేశారు. ఆలా జరుగుట అసంభవమని యీ వర్గాల అభిప్రాయమై యున్నది. వేవెల్ ప్రభువు యిరవలనే వైస్రాయి పదవికి నియమింపబడినాడనీ, అతడా పదవికి మిక్కిలి తగినవాడనీ విషయజ్ఞులు అంటున్నారు.

ఇండియాసమస్యలుయుద్ధంకాగానే పరిష్కారం కావచ్చు

బర్మింగుహాము, ఏప్రిల్ 27: భారతదేశసమస్యలు యుద్ధంముగిసిన తోడనే పరిష్కారమగునని తాము ఆశిస్తున్నట్లు మిత్రదేశాలవారు యుద్ధాన్ని గెలిచేందుకు ఇండియా సహాయ్యమొనగడం ఉత్తమమనీ సైనికలైజాన్ ఆఫీసరు కలనల్ కే. యస్. సింగ్ గారు రోటరీ క్లబ్బులో ప్రసంగిస్తూ అన్నారు. యుద్ధానంతరం భారతదేశానికి అధినివేశ ప్రతిపత్తిగాని, స్వాతంత్ర్యంగాని తప్పక ప్రసాదింపబడగలదని ఆయన చెప్పారు.

(అ. అ. ప్రె)

గోరింగ్ పలాయనం

లండన్, ఏప్రిల్ 27: గోరింగ్ తన భార్యాబిడ్డలను వెంటబెట్టుకొని, 50 లక్షల స్విట్జర్లాండు బిలువగల నగానట్రాతో, విమానంఎక్కి ఎక్కడికో పలాయనంచిత్తగించాడని ఇవాళ మాస్కో రేడియోలో చెప్పారు.

రాయిటర్స్ మేనేజింగ్ ఎడిటర్ రాక

లండన్, ఏప్రిల్ 27: రాయిటర్స్ మేనేజింగ్ ఎడిటర్ బ్రిటన్ ఎ. కోల్ నిన్న న్యూయార్కు చేరాడు. ఏప్రిల్ 9-వ తేదీనుండి తమ ఏజన్సీ పనిచేయలేదని తెలుస్తోంది.

గ్రామోద్యోగుల భత్యాలు

మదరాసు, ఏప్రిల్ 27: రెవెన్యూబోర్డు వారితో సంప్రదించి ప్రభుత్వంవారు గ్రామోద్యోగులకు కరువుబత్యాలు 1945 ఏప్రిలు 1 నుండీ యీ దిగువ రేట్లు చూపుకు యిచ్చుటకు నిశ్చయించిరి:-

గ్రామరక్షలయారులకు, పట్టిలకు, నీరుగంటీలకు అస్కరులకు—నెలకు రూ 7.

కరణములకు, అసిస్టెంటు కరణములకు రూ 5.

కాపుమను, మనిగారు, నీటిమాపు మను, నీటిమాపుల్నింటను, ఇరిగేషను మేస్త్రీలకు రూ 3.

రాష్ట్రమొత్తంపై యీ భత్యాలవృద్ధికి గాను సాలీనా సుమారు రూ 80 లక్షలు పైగా ఖర్చవునని తెలియుచున్నది.

ఉద్యోగులభత్యాలు

మదరాసుప్రభుత్వమునందున్న ఉద్యోగులు కరువు (యుద్ధ) భత్యాలరేట్లు యీ దిగువ రీతిని పెంచుటకు గవర్నరుగారు ఉత్తరువుచేసిరి:—

గజిటెడు ఉద్యోగులు:— (1) వివాహితులయి నెలకు 1500 వరకు జీతం గలవారు జీతంలో నూటికి 17½ చొ॥న రూ 50 లకు తక్కువకాకుండా, (2) రూ 1500 నుండి రూ 2000 వరకుగల వివాహితులగు ఉద్యోగులు నెలకు రూ263 చొ॥నను, రూ 2263 గరిష్టసంఖ్య ఒసంగబడుదురు. (3) నెలకు రూ 1000 వరకు జీతంగల అవివాహితులగు ఉద్యోగులు నూటికి 7½ చొ॥న నెలకు రూ 30 కి తక్కువకాకుండా యుద్ధభత్యం ఒసంగబడుదురు. 1075 గరిష్టసంఖ్య.

ఈ ఉత్తరువులు 1945 జనవరి 1నుండి యుద్ధానంతరంవరకు ఒసంగబడును. అర్థరూ పాయిలోపు చిల్లరనిజేసి, ఆపైది రూ 1 గ లెక్క చూడబడును.

నానుగజిటెడు ఉద్యోగులు డియరు నెసు అలవెన్సులకు అర్హులు కానివారు లేక జీతంలో 17½% చొ॥న యుద్ధం అలవెన్సు ఒసంగబడుదురు.

గుమాస్తాలకు

గుమాస్తాల అలవెన్సుగూర్చి 28-8-42 తేది ఉత్తరువు యీ దీసరీతి సవరింపబడినది.

ఎ. బి. ప్రాంతాలలో రూ 40 నెల జీతం లోపుగలవారికి నెలకు రూ 16; సి ప్రాంతాలలో రూ 40 నుండి 200 వరకు జీతంగలవారికి నెలకు 18 లేక, నూటికి 17½ చొ॥న ఏది ఎక్కువయితే అది. అర్థరూపాయిలోపు చిల్లర రద్దుచేసి పైది రూపాయిగా లెక్కించబడును. జనవరి 1 నుండి తిరిగి ఉత్తరువులు జారీచేయబడువరకు ఒసంగబడును.

వార్షికోత్సవం

ఒంగోలు, ఏప్రిల్ 24: పి. వి. ఆర్. హిందూ మిడిల్ స్కూలు వార్షికోత్సవం, పాపకుని వార్షికోత్సవం నిన్న భర్మరాజన్ పండిట్ రావు॥ పీసుపాటి వెంకటరాయ శర్మగారి అధ్యక్షతలను జరిగింది.

స్టట్‌గార్ట్ ఆక్రమణ

ఫ్రెంచి, అమెరికన్, సైనికాధికారులమధ్య భేదాలు

